Follow: @ANNTELUGU
26-02-2025
ANN తెలుగు
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 86 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

## కేసీఆర్ ఉన్నంత కాలం కాంగ్రెస్, బీజేపీల కుట్రలు నడవవు

- కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి మళ్ళీ గెలవాలి
- ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా మంత్రివర్గ విస్తరణ కూడా జరగట్లే
- మాజీమంత్రి కేటీఆర్



02

## ఢిల్లీ అసెంబ్లీలో కాగ్ నివేదిక

- లిక్కర్ పాలసీతో రూ.2వేల కోట్ల లాస్
- రసాభసగా ఢిల్లీ అసెంబ్లీ
- తెలంగాణ పాలిటిక్స్ లో మళ్ళీ చర్చ



07

## హరహర మహాదేవ

- శైవ క్షేత్రాలన్నీ ధగధగ
- కథలతో శివ భక్తి జాగృతం



04



# మరో 50 వేల ఉద్యోగాలు

## తెలంగాణలో ఉద్యోగాల జాతర

బయోఏషియా- 2025 సదస్సులో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

ఓఆర్ఆర్ ట్రిపుల్ ఆర్ నడుమ ఫార్మాగ్రామాలు

**హైదరాబాద్, మహా:** ఉద్యోగాల భర్తీలో రేవంత్ రెడ్డి సర్కార్ నీదూకుడు సాటెవ్వరూ అన్నచందంగా దూసుకునోతోంది. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళలోనే చకాచకా ఉద్యోగాలు భర్తీచేసి భళా అనిపించిన సీఎం రేవంత్ .. ఇపుడు పెట్టుబడుల ప్రయత్నాలన్నీ కార్యరూపం దాలుస్తుండడంతో మరో 50వేల ఉద్యోగాలొస్తున్నాయని ప్రకటించేశాడు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో రాష్ట్రం రూ 1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించించిందని చెప్పారు. దీంతో విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నట్లు సీఎం ప్రకటించారు. మంగళవారం బయో ఏషియా 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పెట్టుబడులను ఉద్దేశించి ప్రసంగించారు. బయో ఏషియా హైదరాబాద్ ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. ప్రపంచంలో పేరొందిన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్ మరియు బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ నుంచి పని చేస్తున్నాయన్నారు. ముందునుంచీ పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే దార్శనికతతో మా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.

**ఏఐసిటీ..ఫ్యూచర్ సిటీనే కాదు వరల్డ్ ఫార్మా హబ్**

మేం ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టామని సీఎం చెప్పారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆయా రంగాల్లో శాస్త్ర నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశాం.

మిగతా 2లో



## కుంభమేళాకు సీఎం రేవంత్

నేడు ఢిల్లీలో ప్రధానితో భేటీ
అనంతరం కుంభమేళాకు సీఎం

02

ANN-MAHAA EXCLUSIVE

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

- కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు
- ఏఎన్ఎన్, మహాతో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి
- ఎన్ని ఇబ్బందులున్నా ఠంఛన్ గా పీఎం కిసాన్ నిధులు



**మహా:** దేశంలో రైతాంగానికి అండగా నిలబడ్డ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం, బీజేపీ అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారమే పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారన్నారు. సంవత్సరానికి మూడుసార్లు ఒక్కరోజు ఆలస్యం గాకుండా ప్రతీ రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. వందకు వందశాతం రైతుల పంట ఉత్పత్తులు పెంపుదలకు, ఎరువులు, విత్తనాలు, సాగు ఖర్చుకు బ్యాంకుల చుట్టూ వెళ్లకుండా ఈ నిధులు ఉపయోగపడుతున్నాయన్నారు.

**తెలంగాణలో 31 లక్షల మంది రైతులకు లబ్ధి**

అనేక అడ్డంకులు, ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు ఉన్నా కేంద్రప్రభుత్వం రెగ్యులర్ గా పీఎం కిసాన్ నిధులు అందజేస్తుందన్నారు. 19వ విడత డబ్బులు 9.08 కోట్ల మంది అకౌంట్లలో రూ. 22 కోట్లు జమ చేశామన్నారు. తెలంగాణలో 31 లక్షల మంది రైతులు లబ్ధి పొందారన్నారు.

మిగతా 3లో

ANN-MAHAA EXCLUSIVE

## ఓట్ల కోసం బీజేపీ దిగజారుడు పాలిటిక్స్

- ఎన్నికల్లో గెలుపుకోసం సెంటిమెంట్ రెచ్చగొడుతోంది
- ఎమ్మెల్సీ కవితకు కమీషన్లే కనబడుతాయి
- ఏఎన్ఎన్ మహాతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**మహా, గాంధీభవన్ :** ఓట్ల కోసం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ ప్రజలను సెంటిమెంట్లతో రెచ్చగొడుతోందని, బండి సంజయ్ హిందూ ముస్లిం ఇండియా పాకిస్తాన్ అంటూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నాడని చామల మండిపడ్డారు.

మిగతా 3లో

ANN-MAHAA EXCLUSIVE

## మూడూ.. మావే


### ఎమ్మెల్సీ తీన్మార్ మోగిస్తాం

- కేటీఆర్ ను అరెస్ట్ చేసేందుకు సీఎం భయపడుతున్నాడు
- ఎఎన్ఎన్ - మహాతో బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**సిద్దిపేట, మహా:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో బిజెపి పోటీచేస్తున్నదని, మూడు స్థానాలు బిజెపి గెలుస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంగళవారం ఎఎన్ఎన్ మహాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. గతంలో ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన వారు వారి సమస్యలు పట్టించుకోలేదని, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి మచ్చ తెచ్చారన్నారు. పెద్దల సభలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల గొంతు వినిపించడానికి తమ అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిధులపై మంత్రులు, ముఖ్యమంత్రి చర్చకు సిద్ధంగా ఉండాలన్నారు.

మిగతా 3లో



## మూగబోయిన మైకులు

**ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

**మహా, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఏపీలో 3, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల కు ఈ నెల 3న నోటిఫికేషన్ విడుదలైంది.

మిగతా 2లో



## బండి.. చిల్లర మాటలు మానుకో..

- ఓడిపోతామనే భయంతోనే విద్వేషపూరిత వ్యాఖ్యలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే
- మంత్రి సీతక్క మాస్ వార్నింగ్
- దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన
- ఎన్నికల్లోకి రండి అంటూ సవాల్

02

## ఎస్ఎల్బీసీకి వస్తున్నాం.. అడ్డుకోవొద్దు

### రాజకీయం కోసం కాదు.. పర్యటనకు సహకరించండి

ఎస్ఎల్బీసీ సొరంగాన్ని 11.48 కిలోమీటర్లు మేం తవ్వాం

మీడియాతో మాజీ మంత్రి హరీష్ రావు చిట్ చాట్



**హైదరాబాద్, మహా:** సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలిగించకూడదనే ఉద్దేశంతో తాము ఇంతవరకూ ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలిన ప్రాంతానికి వెళ్లలేదని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చెప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడి పరిస్థితులను తెలుసుకోవడం కోసం తమ పార్టీ బృందం గురువారం ఆ ప్రాంతానికి వెళ్లనున్నట్లు తెలిపారు. తమ పర్యటన బృందానికి ఎటువంటి ఆటంకాలు కలిగించవద్దని పోలీసులను కోరారు. తాము శాంతియుత పద్ధతుల్లోనే అక్కడికి వెళ్లి అధికారుల నుంచి అక్కడ పనిచేసే సిబ్బంది నుంచి వివరాలు సేకరించేందుకే వెళ్తున్నామని చెప్పారు. ఇది రాజకీయ పర్యటన కాదని, ఈ విషయాన్ని గమనించి అక్కడ ఉన్న అందరూ తమకు సహకరించాలని కోరారు. ఘటన జరిగిన తర్వాత తాము చాలా సమన్వయంగా వ్యవహరించామని..

మిగతా 3లో

## నలుగురు మంత్రుల మకాం

### టన్నెల్ లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నాలు

జీఎస్ఐ, ఎన్‌జీఆర్ఐ సాయం కోరిన రాష్ట్రం

రెండు సార్లు సమీక్షలు జరిపిన డిప్యూటీ సీఎం భట్టి మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జూపల్లి

**నాగర్ కర్నూల్, మహా:** ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకునేందుకు సొరంగం పై నుంచి కానీ, పక్క నుంచి గాని వెళ్లే మార్గాలను అన్వేషిస్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



మిగతా 2లో

## స్కూల్స్‌లో తెలుగు తప్పనిసరి

**తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం**

**ఉత్తర్వులు జారీ**

వివరాలు 2లో



## బండికి ఓటేసినోళ్లు సిగ్గుపడుతుండ్రు

### ఆయనవి దిగజారుడు రాజకీయాలు

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూరం

టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ ఫైర్

02

ANN-MAHAA EXCLUSIVE

## పువ్వు పార్టీ ఉన్నదే.. పువ్వులు పెట్టడానికి

మ్యాచ్ ఫిక్సింగ్ లో భాగంగానే ప్రభాకర్ రావును అమెరికాలో దాచారు

తన శాఖ పరిధి అయినా.. బండి రెడ్ కార్నర్ నోటీసిప్పియట్లే

పింక్ బుక్.. కాషాయబుక్ కాదు మాది రాజ్యాంగ బుక్

**ఎఎన్ఎన్-మహాతో టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ విభాగ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి**



**హైదరాబాద్, మహా:** పువ్వుపార్టీ ఉన్నదే.. పువ్వులు పెట్టడానికి, ఉత్తర తెలంగాణ పట్టభద్రుల ఎన్నికను భారత్ పాకిస్థాన్ తో ముడివేసిన బండిసంజయ్ జ్ఞానాన్ని, ఉద్దేశ్యాన్ని పట్టభద్రులు అందరూ అర్థం చేసుకోవాలని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ సెల్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు.

మిగతా 3లో



# మరో 50 వేల ఉద్యోగాలు

## తెలంగాణలో ఉద్యోగాల జాతర

### బయోఏషియా- 2025 సదస్సులో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

### ఓఆర్ఆర్ ట్రిపుల్ ఆర్ నడుమ ఫార్మాగ్రామాలు

(మొదటిపేజీ తరువాయి)
జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నాం. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ, AI సిటీ తో పాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. ఇప్పుడు దేశంలో హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడ జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు.

**ఔటర్..ట్రిపుల్ ఆర్ నడుమ**

కోర్ సిటీ వెలుపల అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మానుఫ్యాక్చరింగ్ హబ్ ను అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా దీన్ని అభివృద్ధి చేస్తాం. ప్రపంచం నలుమూలాల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్ఠిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్ కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నట్లు సీఎం తెలిపారు. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్ లో అమేజాన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపనీలన్నింటినీ ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

**ఇలా పెట్టుబడులు.. ఉద్యోగాలు**

ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గత ఏడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించా. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని మేము ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన చొరవ అయిన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. గత ఏడాది ఎఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖులు, గొప్ప మనసున్న వారందరికీ అభినందనలు తెలిపారు.

**జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్**

జినోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025 ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిసిషన్ హెల్త్ రీసెర్చ్ (ప్రిసైస్) సింగపూర్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ. పాట్రిక్ టాన్‌కు బహూకరించారు. ప్రారంభ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు గారు, క్వీన్స్ లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్ గారితో పాటు ఇతర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

# బండికి ఓటేసినోళ్లు సిగ్గుపడుతుండ్రు




**మహా, హైదరాబాద్:** కేంద్రమంత్రి బండి సంజయ్ కు మతిభ్రమించిందని, దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని, అ ఆయనకు ఓటేసిన వాళ్ళు బాధపడే పరిస్థితి వచ్చిందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ మండిపడ్డారు. బీజేపీ భారత జట్టు అని.. రాష్ట్రంలో ఎంఐఎంతో దోస్తీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీది పాకిస్థాన్ క్రికెట్ టీమ్ అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారాన్ని రేపుతున్నాయి. ఈ క్రమంలోనే బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల వచ్చాయనే ఓట్ల కోసం బండి మరోసారి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. అయినా, రాష్ట్ర రాజకీయాలను క్రికెట్‌తో ముడిపెట్టడం కేవలం బీజేపీ నాయకులకే చెల్లిందని ఫైర్ అయ్యారు. ఇండియా గెలిస్తే బీజేపీ గెలిచినట్లే అన్నట్లుగా బండి సంజయ్ మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. మత విద్వేషాలు రెచ్చ గొట్టి లబ్ధి పొందడం బండి సంజయ్ కి అలవాటుగా మారిందన్నారు. క్రికెట్ ను రాజకీయాలకు ముడి పెట్టడం సిగ్గు చేటని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం మరోసారి బయటపడిందన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ పెట్టలేదన్నారు.

**మతం పేరు చెప్పి ఓట్లడగడమా?**

పాకిస్థాన్ పేరు, మతం పేరు చెప్పకుండా ఏనాడైనా ఓట్లు అడిగారా? పీసీసీ చీఫ్ ప్రశ్నించారు. శ్రీరాముడిని అడ్డు పెట్టుకొని అధికారంలోకి వచ్చిన బీజేపీ.. శ్రీరాముడే బీజేపీని స్థాపించినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. 'మీరు సంపన్నులను పెంచి పోషించడం తప్ప మీరు పేదలకు చేసిందేమీ లేదు. 56 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ అక్రమాలపై కేసులు పెట్టాం. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరం. దానిపైనా కేసులు పెట్టాం. మీరు చొరవ చూపి విదేశాల్లో దాక్కున్న వారిని ఎందుకు రప్పించడం లేదో చెప్పాలి. గుజరాత్ అభివృద్ధి గురించి మాట్లాడే సంజయ్... తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి ఎందుకు మాట్లాడరు. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు. ఇప్పుడే ఇండియా పాకిస్థాన్ గుర్తొస్తాయి. తెలంగాణ అభివృద్ధిలో మీ పాత్ర ఏమిటి?. బీసీల మీద ప్రేమ ఉంటే మోదీని ఒప్పించి 9వ షెడ్యూల్ లో చేర్పించాలి. అడుగడుగునా బీసీలను అణచి వేసే బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు. బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెసే. బీసీ గ్రాడ్యుయేట్లు ఆలోచించి కాంగ్రెస్ కు ఓటేయాలి. సోషల్ మీడియాను అబద్ధాల ప్రచారం కోసం అనైతికంగా వాడుతున్నారు' అని పీసీసీ చీఫ్ ఆరోపించారు. పన్నుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి బీజేపీ ఎంపీలో ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏనాడైనా కష్టపడిన దాఖలాలు ఉన్నాయా అని మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.

# కుంభమేళాకు సీఎం రేవంత్

## నేడు ఢిల్లీలో ప్రధానితో భేటీ.. అనంతరం కుంభమేళాకు సీఎం

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు. ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సమావేశం కానున్నారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టుల నిధులపై ప్రధానితో సీఎం చర్చించనున్నట్లు సమాచారం. ఇక.. ఢిల్లీ పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కుంభమేళాకు కూడా వెళ్లే అవకాశం ఉందని తెలిసింది. వాస్తవానికి యూపీలో జరుగుతున్న కుంభమేళాకు హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డిని యూపీ సర్కార్ ఇప్పటికే ఆహ్వానించింది. ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య యూపీ నుంచి హైదరాబాద్ వచ్చి మరీ స్వయంగా రేవంత్‌ను ఆయన నివాసంలో కలిసి కుంభమేళా ఆహ్వానాన్ని అందించారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో ఉన్న ప్రయాగ వద్ద కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న సంగతి తెలిసిందే. నిన్నమొన్నటి దాకా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపిన సంగతి తెలిసిందే. మహా కుంభమేళాను పొడిగించబోమని ప్రయాగ్ రాజ్ జిల్లా కలెక్టర్ రవీంద్ర కుమార్ మంధాడ్ ఇప్పటికే ప్రకటించిన క్రమంలో వీవీఐపీలంతా కుంభమేళాలో పుణ్య స్నానాలకు వీలు చూసుకుని వెళుతున్నారు. ప్రధాని మోదీ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే కుంభమేళాలో పుణ్య స్నానాలను ఆచరించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం నాడు కుంభమేళా ముగియనున్నది.

# మూగబోయిన మైకులు

## ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)
ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. అలాగే ఈనెల 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవు కావడంతో ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలించారు. 13న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. దాదాపు 25 రోజుల పాటు కొనసాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ, కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగించారు. ఈ రోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు ప్రచార సమయం ముగియడంతో.. ఎక్కడికక్కడ మైకులు మూగబోయాయి. కాగా ఎమ్మెల్సీ పోలింగ్ ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు జరగనుంది. దీనికి సంబంధించి ఓట్ల లెక్కింపు మార్చి 3న నిర్వహిస్తారు. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పరిధిలో టీచర్స్ ఎమ్మెల్సీ కి సంబంధించిన ఎన్నికల కోసం మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇదిలా ఉంటే తెలంగాణతో పాటు ఏపీలో కూడా నేటితో ప్రచారం ముగిసింది. తెలుగు రాష్ట్రాల్లో ఎల్లుండి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ జరగనుండగా.. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

## హెజ్‌యూజే నాయకులకు మంత్రి కొండా సురేఖ హామీ

**మహా :** రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌యూజే 2025 మీడియా డైరీని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను హెచ్ యుజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల కొత్తగా ఇస్తున్న హెల్త్ కార్డుల తో కలిపి జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఏటా రూ.10 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. రైతు బీమా మాదిరి అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా అమలు చేయాలని మంత్రిని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టులు చనిపోతే వారి కుటుంబాలకు కనీసం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు అందేలా జీవిత బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ... జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ ఇంచార్జీ మంత్రి అయిన ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కూడా జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తానని చెప్పారు. ఇండ్ల స్థలాల సమస్య విషయంలో సీఎం నిర్ణయానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ యు జే కార్యవర్గ సభ్యులు, సీనియర్ మహిళా జర్నలిస్టులు కంచి లలిత, పెద్దిరెడ్డి విజయ తదితరులు మంత్రి కొండా సురేఖకు శాలువా కప్పి సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, కోశాధికారి బట్టిపాటి రాజశేఖర్, నాయకులు చిట్యాల మధుకర్, క్రాంతి, కొడవటి నవీన్, పూర్ణచందర్, రాజు, రేణయ్య తదితరులు ఉన్నారు.



# బండి.. చిల్లర మాటలు మానుకో..

## ఓడిపోతామనే భయంతోనే విద్వేషపూరిత వ్యాఖ్యలు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.. మంత్రి సీతక్క మాస్ వార్నింగ్

### దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన.. ఎన్నికల్లోకి రండి అంటూ సవాల్

**మహా, హైదరాబాద్:** కేంద్రమంత్రి బండి సంజయ్‌కి అభివృద్ధి చేయాలన్న ధ్యాసలేదు.. సబ్జెక్టు అంతకన్నా లేదని మంత్రి సీతక్క అన్నారు. బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు, యువకులకు జవాబు చెప్పుకోలేక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్థాన్, పాకిస్థాన్, హిందూ, ముస్లిం తప్ప మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు.



**పట్టభద్రులకు మీరేం చేశారు?**

"బండి సంజయ్‌ను సూటిగా అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత మందికి ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18 శాతం జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతోంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్థాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు.

**కేంద్రంలో అసమర్థ ప్రభుత్వం**

ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ సీతక్క విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్థాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్థాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.

**భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి..**

"భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి.. భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా? మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు.

# మీ రాజకీయాల కోసం రైతులతో చెలగాటమా?

## రాష్ట్రంలో యూరియా కొరత లేదు

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**మహా, హైదరాబాద్:** రాష్ట్రంలో యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఒకటి రెండు చోట్ల జరిగిన ఘటనలను చూపిస్తూ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉన్నట్లుగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. యూరియా కొరత వార్తలు సృష్టించడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలనుకోవడం దురదృష్టకరమన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసిన మంత్రి.. కావాల్సినంత యూరియా అందుబాటులో ఉన్నా సోసైటీ తెరిచే సమయం కంటే ముందే అక్కడకి వచ్చిన కొంతమంది రైతుల పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు వరుసలో ఉంచుతున్నారు. దాన్ని తమ స్వప్రయోజనం కోసం వీడియో తీసి సోషల్ మీడియాలో కొంత మంది నాయకులు కుటిల రాజకీయాల కోసం వాడుకొని రైతులను ఆందోళనకు గురిచేయడం బాధాకరం అన్నారు. జగిత్యాల పాస్కోలో 890 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని అక్కడ వేచి ఉన్న రైతుల సంఖ్య 80కూడా దాటరన్నారు. మహబూబాబాద్ జిల్లాలో యూరియా పంపిణీ కోసం పోలీసుల చేత టోకెన్లు జారీ చేశారనడం కూడా అవాస్తవం అని అనవసరంగా రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయడం సరికాదన్నారు. గత యాసంగి కంటే ఈ యాసంగిలో ఇప్పటికే 1.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా పంపిణీ చేశామని, రాష్ట్రంలో 1.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. మరో 40 వేల టన్నుల యూరియా ఈ నెలలోనే పంపిణీ చేస్తున్నామని, మార్చినెలలో కూడా లక్షా 80 వేల మెట్రిక్ టన్నులు యూరియా సరఫరాకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కేవలం వార్తల కోసం, పాస్ బుక్కులు లేదా చెప్పులు లైన్లో పెట్టించి, యూరియా కొరత అనే వార్తలు సృష్టించడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలనుకోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. రైతాంగాన్ని ఆందోళన పరిచే ఇటువంటి ప్రయత్నాలను ఇప్పటికైనా మానుకోవాలని ప్రతిపక్ష నాయకులకు మంత్రి హితవు పలికారు. ఎక్కడైనా యూరియా సరఫరాలో, పంపిణీలో నిజంగా సమస్య ఉంటే సంబంధిత వ్యవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. యూరియా పంపించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.



# స్కూల్స్ లో తెలుగు తప్పనిసరి


## తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం

### ఉత్తర్వులు జారీ

**మహా:** రోజు రోజుకి తెలుగు భాషను మాట్లాడేవాళ్లు తగ్గిపోతున్నారు. తెలుగు నేర్చుకోవాలని ఆసక్తి కూడా విద్యార్థులలో కనిపించడం లేదు. తెలుగు వాళ్ళుగా పుట్టిన ప్రతి ఒక్కరు తెలుగు మాట్లాడవలసిన అవసరం ఉన్నచోట తెలుగు రానట్టుగా ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న తీరు తెలుగు వాళ్ళ మనుగడను ప్రశ్నిస్తోంది. ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాలలోనే తెలుగు రానివాళ్ళు, తెలుగులో మాట్లాడలేని వాళ్ళు చాలా మంది ఉన్నారు. కనీసం బస్సు మీద రాసిన ఊరిపేరు కూడా చదవలేని దారుణమైన పరిస్థితిలో కొందరు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తెలుగు భాష విషయంలో ఒక సంచలన నిర్ణయం తీసుకుంది.

**తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సి బి ఎస్ సి, ఐసిఎస్సి, ఐబి సహా ఇతర బోర్డు పాఠశాలలలో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక తొమ్మిదవ తరగతి వారికి 2025 2026 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచనలు కూడా చేసింది. పదో తరగతికి 2026 2027 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వులలో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలను జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం. ఇక ఈ నిర్ణయంతో తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తెలుగు చదవాలని చెప్పడంతో తెలుగు భాషకు కొంత జవసత్వాలు వచ్చే అవకాశం ఉందని తెలుగు పండితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు





# హరహర మహాదేవ

## మహా శివరాత్రి.. మహా పూజాఫలం.. కథలతో శివ భక్తి జాగృతం

రాష్ట్రవ్యాప్తంగా శైవక్షేత్రాలన్నీ విద్యుత్ ధగధగలతో కళకళలాడుతున్నాయి. మహాశివరాత్రికి ముస్తాబయ్యాయి. హరహరమహాదేవ నినాదాలతో శైవక్షేత్రాలు మార్మోగుతున్నాయి. భక్తులు శివాలయాలను అందంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలోని ప్రసిద్ధ వేములవాడ రాజన్న ఆలయం, రామప్పక్షేత్రంతో పాటు కీసర దేవాలయం ఇతర ప్రధాన ఆలయాలన్నీ వేలాది భక్తులతో ముందుగానే సందడిని సంతరించుకున్నాయి. ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో శైవక్షేత్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- మహా, నెట్ వర్క్

### గుణనిధి ముక్తి కథ

గుణనిధి ఓ బ్రాహ్మణ కుటుంబంలో జన్మిస్తాడు. కానీ బ్రాహ్మణ కుటుంబాలలో ఉండే ఏ ఆచారాలూ గుణనిధికి పట్టవు. ఐహిక సుఖాల మోజులో సంధ్యావందనం మొదలు ఏ వైదిక కర్మలు ఆచరించేవాడు కాదు. అతనికి లేని వ్యసనం లేదు. సకల దుర్గుణాలన్నీ అలవరచుకుంటాడు. ఆచారాలను వేళాకోళం చేయడం, హోమాలంటే మండిపడటం చేస్తుండేవాడు. జూదం, కోడిపందాలు, పాచికలాటల్లో ఆరితేరిపోయాడు. ఓడిన ప్రతీసారి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు కుదువ పెట్టేవాడు. ఇతని దుర్గుణాలు తెలిసి తండ్రి ఇంట్లో నుంచి వెళ్ళగొడతాడు. అలా అన్ని విధాలా పతనమైన గుణనిధి ఒక మహాశివరాత్రి రోజు అనివార్య పరిస్థితుల్లో గుప్పెడు మెతుకులు దొరక్క ఖాళీ కడుపుతో ఉండాల్సి వచ్చింది. దాంతో చేసేది లేక బాగా పొద్దుపోయాక గుడిలో ప్రసాదమో, ఫలమో దొరుకుతుందన్న ఆశతో శివుని ఆలయానికి వెళ్తాడు. ఆ రోజు శివరాత్రి కావడం వల్ల ఒక శైవుడు నైవేద్యం తీసుకుని శివాలయానికి వెళ్తుంటాడు. అతని తలమీద ఉన్న పాత్రల్లోని వంటకాల ఘుమఘుమలు గుణనిధికి నోరూరించాయి. ఎలాగైనా వాటిని తినాలనుకున్నాడు గుణనిధి. భక్తులందరూ జాగారం చేసి నిద్రపోయే వరకు వేచి ఉండి, తర్వాత దొంగచాటుగా గర్భగుడిలోకి ప్రవేశిస్తాడు. దీపం కొడిగట్టి చీకటిలో ప్రసాదం గిన్నె కనబడకపోతే తన ధోవతిని చింపి వత్తిగా చేసి ప్రమిదలో వేస్తాడు. ప్రసాదం గిన్నెను తీసుకొని బయటకు వస్తూంటే గుణనిధి కాలు నిద్రిస్తున్న ఒక భక్తునికి తాకుతుంది. వాడు మేల్కొని 'దొంగ దొంగ' అని అరుస్తాడు. గుణనిధి పాత్రతో సహా పరుగెత్తుతాడు. వెంట తరుముతూ వచ్చిన తలారులు గుణనిధిని చంపుతారు.



### ఓం నమః శివాయ

ఓం నమః శివాయ..! ఇది మహా శివుడిని స్మరించే గొప్ప మంత్రం. సృష్టిలో ముఖ్యమైన దేవుళ్లైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులలో ఒకడైన అత్యంత శక్తివంతమైన దేవుడు మహా శివుడు. ఓం నమః శివాయ అనే మంత్రం శివుడికి చాలా ప్రత్యేకమైనది. హిందువులకు ముఖ్యమైన దేవుడు శివుడు. శివ భక్తులు ఎప్పుడూ ఆ పరమేశ్వరుడిని ఓం నమః శివాయ అనే మంత్రం ద్వారా స్మరిస్తూ ఉంటారు. ఈ గొప్ప మంత్రాన్ని స్మరించడం వల్ల.. శారీరక, మానసిక సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందని.. ఆధ్యాత్మిక వేత్తలు సూచిస్తున్నారు. ఈ మంత్రాన్ని జపించడం వల్ల ప్రశాంతత, మానసిక సంతోషం కలుగుతుంది. ఓం నమః శివాయ అనే మంత్రంలో న, మ, శి, వా, య అనే ఐదు అక్షరాలున్నాయి. ఇవి ప్రకృతికి సంబంధించిన భూమి, నీళ్లు, అగ్ని, గాలి, విశ్వాన్ని సూచిస్తాయి. ఓం నమః శివాయ మంత్రాన్ని జపించడం వల్ల పాజిటివ్ వైబ్రేషన్స్ ఎనలేని శక్తిని ప్రసాదిస్తాయి. దుష్టశక్తులు దరిచేరకుండా కాపాడుతుంది.

### కైలాస ప్రాప్తి

ఈ గుణనిధిని తీసుకెళ్లడానికి యమభటులు, శివకింకరులు ఇద్దరూ వస్తారు. యమభటులు గుణనిధి పాపాలన్నీ ఏకరువు పెట్టి, వీడు కైలాసానికి వచ్చేందుకు అర్హుడు కాడంటారు. దానికి శివకింకరులు, "ఏదైనా పుణ్యకార్యం చేద్దామనుకొని చేయడం ఎంత పుణ్యమైందో- ఎంతటి పాపి అయినా అనుకోకుండా పుణ్యకార్యాన్ని చేయడమూ అంతే పుణ్యాన్నిస్తుంది. ఈశ్వర భక్తి తెలిసినట్లే ఉంటుంది. కానీ, దాని లోతు బ్రహ్మాదులకు కూడా అంతుపట్టదు. వీడు శివరాత్రి నాడు అన్నం దొరకక పస్తులున్నాడు. శివాలయంలో మేల్కొని ఉన్నాడు. దీపాన్ని వెలిగించాడు. ఆ వెలుగులో శివుణ్ని చూశాడు. ఉపవాసం, జాగరణ, దీపారాధన, శివ సందర్శన అన్నీ ఒకే క్రమంలో, అదీ శివరాత్రి నాడే జరగడం అతని పూర్వజన్మ ఫలితం కాక మరేమిటి? శివసాయుజ్యం పొందేందుకు ఇంత కంటే ఇంకేం కావాలి?" అని యమ భటులను ప్రశ్నిస్తారు. చివరికి గుణనిధికి కైలాస ప్రాప్తి కలుగుతుంది. ఆ విధంగా గుణనిధి ముక్తి పొందుతాడు.

### ఒక్క శివరాత్రి ఉపవాసం.. జాగారం.. ఎంతో ఫలితం

జీవితమంతా పాపాలు చేసినా, మరణించే ముందు చేసిన ఒక్క శివరాత్రి ఉపవాసం, జాగారం ఫలితంగా ఈ గుణనిధి మరుసటి జన్మలో సంపదలకు అధిపతి అయిన కుబేరుడుగా జన్మిస్తాడు. అందుకే శివరాత్రి మహాత్యం అంతటిది అని చెబుతారు. భోళాశంకరుడైన ఆ పరమేశ్వరుడు గుణనిధి మహా శివరాత్రి అని తెలియకపోయినా ఉపవాసముండి, దీపం వెలిగించిన కారణంగా అతనికి ముక్తిని ప్రసాదిస్తాడు. , శివరాత్రి రోజున ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయాల మొదలుకొని వీధి చివర ఉండే శివాలయాలు వరకు భక్త జన సందోహాలుగా మారిపోతాయి. హరహరమహాదేవ శంభోశంకర నినాదాలు ప్రతిధ్వనిస్తాయి.



### ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కి
## మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



**పార్వతీపురం మన్యం జిల్లా, మహా:** కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలంలో పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ విప్ & కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ జియ్యమ్మవలస, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వనజ, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాల పి.టి.మండ, ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల టి.కె.జమ్ము, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల రావాడ రామభద్రపురం లో మంగళవారం నాడు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బలపరిచిన పాకలపాటి రఘువర్మ కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తికి గౌరవాన్ని ఇచ్చే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గారు కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పల్లా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్, నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షులు లంక గోపాలం, దంగభద్ర సర్పంచ్ జోగి భుజంగరావు, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, దాసరి రామారావు నాయుడు, ఒట్టిగెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు, సోములు మాస్టర్, అడ్డాకుల సుందర్ రావు, ఆరిక చలపతి రావు, బుజ్జి, వెంపటాపు భారతమ్మ, కద్రక కళావతి, రోబ్బా లోవరాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- నీటి సరఫరాను పరిశీలించిన కలెక్టర్, బల్దియా కమిషనర్
- ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, కమిషనర్
- శివనగర్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనుల పురోగతి పరిశీలన...



**వరంగల్ మహా:** గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో మంగళ వారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్య రాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకొగా నీటి సరఫరాను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణం గా చివరి పాయింట్ (టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరా లో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని ఇటీవల స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిన నేపథ్యం లో నీటి సరఫరా ను పునరుద్ధరణ చేయడం జరిగిందని ప్రస్తుత నీటి సరఫరా తీరు పై ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యం లో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని, ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయి లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న బల్దియా ఏఈ హరి కుమార్ నీటి సరఫరా జరుగుతున్న తీరు పై వాకబు చేయడం పట్ల ఏఈ ని ప్రశంసించారు. ఈ సందర్భం గా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కావన్నాయని తద్వారా శివ నగర్ ప్రాంతం లో వేసవి కాలం లో నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు దేశాయి పేట లో బల్దియా చే నిర్వహించబడుతున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగుతున్న తీరు తో పాటు ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్ కు ఎంత రా..వాటర్ చేరుతుంది? నీటి శుద్ధీకరణ కు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు తదితర విషయాల్ని అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ శ్రీనివాస్, డి ఈ రాజ్ కుమార్, ఏఈ కృష్ణమూర్తి, శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్, ఏఈలు హరి కుమార్ మొజామిల్, తదితరులు పాల్గొన్నారు.

### ఎనిమిది మందికి
## కఠిన కారాగార శిక్ష :జిల్లా కోర్టు

**రంగారెడ్డి జిల్లా, మహా:** గంజాయి తరలిస్తున్న 8 మందికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పునిచ్చింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరాల ప్రకారం.. 2021లో పెద్ద అంబర్ పేట్ లో వాహనాల తనిఖీలు చేశారు. కాగా 3 వాహనాలలో కూరగాయల సంచులలో గంజాయి తరలిస్తు పట్టుబడటంతో ఎనిమిది మందిని అరెస్టు చేసి ఛార్జీషీటు దాఖలు చేయగా, రంగారెడ్డి జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చింది.

### ఉపాధ్యాయులకు
## ప్రత్యేక సాధారణ సెలవు

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్, మహా :** ఈనెల 27న జరిగే వరంగల్ , నల్గొండ ,ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ,ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందన్నారు. అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఓటు హక్కు కల్గిన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

### పేదలకు అందని ద్రాక్షాలా
# ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు

- ఏడాది గడచిన ఆసరా ఊసే ఎత్తని పాలకులు
- గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి




**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గత ప్రభుత్వం విస్మరించిన సంక్షేమ పథకాలను అందించేందుకు ఆరు గ్యారెంటిల పేరుతో, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర సర్కార్ సర్వేల పేరుతో కాలయాపన చేయడంతో, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పేదలకు అందని ద్రాక్షలా మారాయని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ లో మండల కమిటీ సభ్యులతో కలసి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్న తీరును చూస్తుంటే, ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలాయని అన్నారు. గత ప్రభుత్వం పేదోడి ఇంటికల కలగానే మిగిల్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారభిస్తామని చెప్పిన సర్కార్, దీపావళి కానుకగా ఇస్తామని, చెప్పినప్పటికి నేటికీ పేదోడి చెంతకు ఇందిరమ్మ ఇల్లు చేరలేదని, విమర్శించ్చారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో ధరఖాస్తులు చేయడంతో పాటు, మీసేవలో, రెవిన్యూ కార్యాలయాలలో ఒక్కో లబ్ధిదారుడు నాలుగు చోట్ల ధరకాస్తు చేసిన నూతన కార్డులు రాలేదని అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు ఇచ్చే ఆసరా పెంక్షన్ రెట్టింపు చేస్తామన్న ఎన్నికల హామీ అమలు కాకపోగా, నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో సంవత్సర కాలంగా కొత్త ఆసరా పెంక్షన్ కోసం దరఖాస్తు చేసుకొని ఎదిరి చూస్తున్న ఏ ఆసరా లేని నిరుపేదలకు ప్రభుత్వ భరోసా అందని పరిస్థితి నెలకొందని, వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, కొంపల్లి గంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ దివాకర టీఎస్..పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశామన్న ఎస్పీ





**ములుగు, మహా :** రాష్ట్రంలో ఈనెల 27న జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం జిల్లాలోని ఆయా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ వెల్లడించారు. ఈమేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఉపాధ్యాయ ఓటర్లు 628మంది ఉన్నారని, 9పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఒకరి చొప్పున పీఓ, ఏపీఓ, ఇద్దరు ఓపీఓలు మొత్తం నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందన్నారు. 9పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్ నుంచి పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 200 మంది పోలీసులతో భద్రత : ఎస్పీ శబరీష్**

ఈనెల 27న ములుగు జిల్లాలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రవాంత వాతావరణంలో నిర్వహించేందుకు 200లమంది పోలీసు అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామని ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 144సెక్షన్ అమలులో ఉంటుందని, ఓటరు కానివారు పోలింగ్ కేంద్రం వద్దకు రావొద్దన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి 200ల మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయన్నారు. పోలింగ్ సామాగ్రి తరలింపు పటిష్ఠ బందోబస్తు నడుమ తరలిస్తామని, 4స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 2స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని, పౌరులు, ఓటర్లు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## త్రివేణి సంగమం జల వితరణలో కార్పొరేటర్ దంపతులు

**గండె కల్పన నవీన్**




**వరంగల్, మహా:** త్రివేణి సంగామ జలంతో ప్రతి శివాలయంలో భక్తులు జిలాభిషేకం చెయ్యాలని వరంగల్ నగరంలో జలం వితరణ కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహా కుంభమేళ నుండి తీసుకొచ్చిన పవిత్ర జలాన్ని వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గండె కల్పన నవీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళకు వెళ్లలేని వారికి త్రివేణి సంగమంలోని పవిత్ర జలంతో పుణ్య స్థానం చేసే అవకాశం తో పాటు ఈ జలం భక్తులు మహాశివరాత్రి రోజున శివుడికి అభిషేకం చేస్తారని ఆశిస్తూ జల వితరణ కార్యక్రమం చేపట్టామని 28వ డివిజన్ కార్పొరేటర్ గండె కల్పన నవీన్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్దలు, వ్యాపార సంఘాల తో పాటు నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో పట్టపగలు
## స్కూటర్ చోరి

**రంగారెడ్డి జిల్లా, మహా:** పట్టపగలు చోరీకి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులు. ఇబ్రహీంపట్నం కేంద్రంలోని, సంతోష్ థియేటర్ ఎదురుగా గరిగే రవీందర్అనే వ్యక్తి వాహనాన్ని నిలిపి దుకాణంలోకి వెళ్ళగా, అది గమనించిన ఇద్దరు దుండగులు ఆ యొక్క వాహనాన్ని నడుపుకుంటూ తీసుకెళ్లారు. షాప్ నుంచి బయటికి వచ్చిన రవీందర్ తన స్కూటర్ లేకపోవడంతో, ఆందోళన చెందుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

### రామప్పకు వెళ్లే భక్తులకు
## ప్రత్యేక బస్సులు

**వరంగల్ 2డిపో మేనేజర్ జ్యోత్స్న**



ములుగు, మహా : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రామప్ప రామలింగేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపించనున్నట్లు వరంగల్ 2డిపో మేనేజర్ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న శివరాత్రి జాగాహారాల కోసం భక్తులు యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలంలోని రామప్ప ఆలయానికి తరలివస్తారని, ఈ నేపథ్యంలో రవాణా సౌకర్యం కల్పించేందుకు గాను హన్మకొండ నుంచి ఉదయం 6.30గంటల నుంచి ప్రతీ గంటకు ఒక బస్సును నడిపించనున్నామన్నారు. అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రం నుంచి కూడా మధ్యాహ్నం 2.30గంటల నుంచి ప్రతీ 15నిమిషాలకు ఒక బస్సు ను నడిపిస్తామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని సర్వీసులను సైతం పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు డీఎం వెల్లడించారు. భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### ప్రభుత్వ శాఖల పనితీరును
# తనిఖీ చేసిన కలెక్టర్

**ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచన**





**మహబూబాబాద్, మహా:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జ విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను మంగళవారం జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కేజీవిబి పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ ను తనిఖీ చేశారు. వసతి గృహంలోని కిచెన్,తరగతి గదులను , పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్యా బోధనలు అందించాలని, క్లాస్ రూమ్ లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్తమమైన వైద్య సేవలు అందించాలని,హాస్పటల్లోని దయాలసిస్, దీర్ఘకాలిక, ఎన్సిడి, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలన్నారు, ఓపి రిజిస్టర్, వైద్య పరికరాలను పరిశీలించారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని ఆ సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

## ఏనుగుల బీభత్సం

**పార్వతీపురం మన్యం జిల్లా మహా :** జియ్యమ్మవలస మండలం పెదమేరంగి లో తెల్లవారు జామున సాయి గాయత్రి మోడరన్ రైస్ మిల్ షట్టర్లను విరగగొట్టి రైస్ మిల్లులోనికి చొరబడిన ఏనుగుల గుంపు మిల్లులో భద్రపరిచిన ధాన్యం,బియ్యం నిల్వలను చల్లాచదురు చేసిన గజరాజులు. నెల రోజుల్లో 2 సార్లు ఇదే మిల్ పై దాడి చేయడంతో సుమారు 2 లక్షల వరకు ఆస్తి నష్టం ..లబోదిబోమంటున్న బాధితులు.

## సంత్ సేవాలాల్ జయంతి

**స్థల పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**హుజూర్ నగర్,ఫిబ్రవరి 25,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నటువంటి సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ (286) జయంతి వేడుకలు,మహా భోగ్ భండారో కార్యక్రమమును ఈనెల 28వ తారీకు శుక్రవారం పురస్కరించుకొని స్థల పరిశీలనలో భాగంగా హుజూర్నగర్ కేంద్రంలో టౌన్ హాల్ ను నిర్వాహకులు కార్యక్రమ కన్వీనర్ బానోతు తులసీరామ్ నాయక్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ 28వ తారీకు నాడు జరిగే కార్యక్రమమును గిరిజన లంబాడ సోదరులు అందరూ ఏకమై, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున కానీ,వీని ఎరుగని రీతిలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ భండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కన్వీనర్ బానోతు తులసి రామ్ నాయక్, కో కన్వీనర్ సైదులు ,మాజీ సర్పంచ్ వీటి నాయక్, భాస్కర్ నాయక్,అడ్వకేట్ ఇస్లావత్ బాలాజీ,మూడ్ నాగేశ్వరావు, సురేష్ ఏ జి పి పాల్గొన్నారు.

### వరంగల్ నగరంలో ఆకస్మికంగా
## పర్యటించిన బల్దియా కమిషనర్

- స్వచ్ఛ ఆటో డ్రైవర్లు లాగ్ బుక్కులు విధిగా నిర్వహించాలి
- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే
- తడి పొడి చెత్తను వేరుగా స్వీకరించాలని ఆదేశం





**వరంగల్, మహా:** స్వచ్ఛ ఆటో డ్రైవర్లు విధిగా లాగ్ బుక్కులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సానిటేషన్ తనిఖీలలో భాగంగా కమిషనర్ బల్దియా పరిధిలోని 26వ డివిజన్ చార్ బౌలి ప్రాంతం లో మంగళవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించి చెత్త సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించి నిర్వహిస్తున్న తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకుని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని వేరుగా అందించేలా ప్రోత్సహించాలని స్వచ్ఛ ఆటో వాహన లాగ్ బుక్ తో పాటు డ్రైవర్ లు కుడా లాగ్ బుక్ నిర్వహించాలని, డ్రైవర్ లు విధి నిర్వహణలో ఉన్నపుడు యూనిఫాం ధరించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాం ను అమలు చేస్తూ క్రమ బద్ధం గా చెత్త సేకరణ జరపాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్ ,సానిటరీ సూపర్వైజర్ భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్, జవాన్ లు, తదితరులు, పాల్గొన్నారు.

## ఊరికి వెళ్లే వారు జర భద్రం

**మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి గోపిరెడ్డి**



**వరంగల్, మహా:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఊరెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తుమ్మ గోపిరెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మట్టేవాడ పరిధిలో ఇంట్లో విలువైన వస్తువులు, నగదును జాగ్రత్త భద్రపరుచుకోవాలని సూచించారు. ఊరెళ్లే ముందు తప్పనిసరిగా స్థానికులకు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ఆయా కాలనీలలో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

# పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

- పట్టభద్రులు కాంగ్రెస్‌కే పట్టం కట్టాలి
- ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు
- మాజీ మంత్రి వేణుగోపాలచారి
- కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి వెల్లడి




**ఆదిలాబాద్, మహా :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టిందని, నిరుద్యోగులకు 54 వేల ఉద్యోగాలిచ్చిందని, పట్టభద్రులు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకే జై కొట్టాలని మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని లోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి మాట్లాడుతూ 33 ఏళ్లు గా విద్యాసంస్థలు నడుపుతున్న మంచి విద్యావేత్త నరేందర్‌రెడ్డికి పీఆర్టీయు మద్దతిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అవసరమని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక కేటాయిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ రైల్వే లైన్ కోసం కేంద్ర రైల్వే మంత్రి తో చర్చించడం జరిగిందని, ఇరు ప్రభుత్వాలు 50శాతం చొప్పున నిధులతో ఈ ప్రాజెక్ట్ ముందుకు కదలనుందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపారు. ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి పట్టభద్రులందరు తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రుణం తీసుకునే సమయం వచ్చిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కోటిగా నెరవేరుస్తూ వస్తోందన్నారు. 15 వందల కోట్లతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతోపాటు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500 లకే గ్యాస్, రెండు వందల యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేదలకు సాలీనా 12 వేలు రైతు భరోసా సాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల మెప్పు పొందుతోందన్నారు. అన్ని వర్గాల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు మంచి పరిష్కారం చూపిందన్నారు. గ్రాడ్యుయేట్‌లందరూ ఆలోచన చేయాలన్నారు. నరేందర్‌రెడ్డి విజయం కోసం పార్టీ ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి ముగిసే వరకు కష్టపడి పనిచేసి పార్టీకి విజయం కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో ఫోన్ లో మాట్లాడించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నరేందర్ రెడ్డికే మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు జీవన్ రావు కౌన్సిలర్ ఇమ్రాన్, నాయకులు మోర ఆశన్న, షకీల్, డేరా కృష్ణ రెడ్డి, అఖిల్ రెడ్డి, కొండూరి రవి, శ్రవణ్ నాయక్ పెద్ద సంఖ్యలో పట్ట భద్రులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ

## ఎమ్మెల్సీ ఎన్నికలో నరేందర్ రెడ్డిని గెలిపించండి

- ప్రజాసేవాభవన్ లో ప్రెస్ మీట్
- పట్ట భద్రులకు మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి
- అసెంబ్లీ ఇంచార్జ్ కందిశ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి



**ఆదిలాబాద్, మహా :** అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికే మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని పట్ట భద్రులకు మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి విజ్ఞప్తి చేసారు. మంగళ వారం పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వేణుగోపాల చారి మాట్లాడుతూ బీఆర్ఎస్ బీజేపీ ల పదేళ్ల పాలన చూసారని కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలన చూసారు. అవి హామీలు ఇచ్చే ప్రభుత్వాలైతే కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చేసి చూపించిందన్నారు. పట్టభద్రులు 54వేల ఉద్యోగాలిచ్చిన చరిత్ర కాంగ్రెస్ దన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 11వేల టీచర్ పోస్టులివ్వడమే కాకుండా బదిలీలు నిర్వహించి టీచర్ల సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. ఇంకా పలు కొత్త ఉద్యోగాలు రానున్నాయన్నారు. కోడ్ వల్ల ప్రకటన రాలేదని ఎన్నికల ఫలితాల అనంతరం సీతక్క ద్వారా శుభవార్త వింటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా లక్షల సంఖ్యలో ప్రైవేట్ ఉద్యోగాల కల్పన కూడా జరిగిందన్నారు. పట్టభద్రులందరూ వారి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మీడియా ద్వారా విన్నవించుకుంటున్నానన్నారు. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సిట్టింగ్ స్థానమైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పట్టభద్రులందరిని కలసి ఓటు అభ్యర్థించాలని కోరారు. సీయం మొదలుకుని మంత్రులు నాయకులు అందరూ ఈ గెలుపును ప్రతిష్టాత్మంకంగా తీసుకుని ప్రచారం చేసారని పట్టభద్రులందరూ అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీ బల పరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని కోరారు. 15 వందల కోట్లతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతోపాటు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500 లకే గ్యాస్, రెండు వందల యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. అన్ని వర్గాల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరేందర్‌రెడ్డి విజయం కోసం గ్రాడ్యుయేట్‌లందరూ ఆలోచన చేయాలన్నారు. తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యతా ఓటును నరేందరన్నకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందుకోసం ప్రతీ కాంగ్రెస్ నాయకుడూ కార్యకర్త కృషి చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి ముగిసే వరకు కష్టపడి పనిచేసి పార్టీకి విజయం కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, తాలూకా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రమేష్, కౌన్సిలర్లు యెల్మెల్వార్ రామ్ కుమార్, షేక్ ఇమ్రాన్, మాజీ జడ్పీటీసీ కొండ గంగాధర్, నాయకులు ఎం.ఏ షకీల్, కొండూరి రవి, మానే శంకర్, మునిగేల విట్టల్, భరత్ శ్రవణ్ నాయక్, మంచాల మల్లయ్య, నిమ్మల ప్రభాకర్, సోమా ప్రశాంత్, మొహమ్మద్ సిరాజ్, సాయి కృష్ణ, షేక్ మహమూద్, షేక్ ఖలీల్, షేక్ మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట పన్నుల లక్ష్యాన్ని సాధించాలి

## సిడిఎంఏ డా.టికే శ్రీదేవి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పన్ను వసూళ్ల పై సమీక్ష



**వరంగల్, మహా:** పన్నుల సేకరణలో నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించాలని కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) డా.టి.కే శ్రీదేవి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్లు అధికారులతో మంగళవారం పన్ను వసూళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిడిఎంఏ సమీక్షించారు. జిడబ్ల్యూ ఎంసీ వరంగల్ నుండి బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే పన్ను వసూళ్ల పురోగతిని వివరిస్తూ ఈ ఆర్థిక సం. లో 117.26 కోట్ల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 51.91 కోట్ల పన్నుల సేకరణ చేశామని, మిగిలిన పన్ను వసూళ్లకు రెవెన్యూ సిబ్బంది బడా బకాయి దారులకు ఇప్పటికే రెడ్ నోటీసులు అందజేసి పన్నులు చెల్లించాలని కోరుతూ క్షేత్ర స్థాయి లో ప్రచారం చేయడంతో పాటు బకాయి దారులకు బల్క్ మెసేజ్ లు పంపించడం, పెద్ద మొత్తం లో బకాయి ఉన్న సంస్థలు యాజమాన్యాల వద్దకు బృందాలు గా వెళ్లి వసూళ్లు జరపడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు కమిషనర్ సి డి ఎం ఏ కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# లేఅవుట్ అనుమతుల కోసం కమిటీ సమావేశం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మహా:** వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఅవుట్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో ఒకటి , నర్సంపేట మునిసిపల్ పరిధిలో రెండు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదనలు రాగా వాటిని కమిటీ నిబంధనల అనుసరించి వాటిని పరిశీలించి, సమావేశం లో చర్చించి అనుమతి మంజూరు చేసింది. ఈ సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ జోనా, సిటీ ప్లానర్ రవీందర్, డి పిఆర్ఓ అయూబ్ అలీ, టి పి ఓ ఎర్షాద్, జిల్లా రోడ్ల భవనాల అధికారి, డిటిసిపి, ఇరిగేషన్ శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మిర్చి రైతులను ఆదుకోవాలి, క్వింటాకు 25 వేల మద్దతు ధర ఇవ్వాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్, మహా:** రైతులను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తీవ్రంగా గోసపెడుతోందని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు ఇచ్చే వరకు వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి పంట ధరలు పడిపోయినందున సంఘీభావంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు అందరూ కలిసి మంగళవారం ఏనుమాముల మార్కెట్ ను సందర్శించి మిర్చి రైతుల కష్టాలు పంటకు మద్దతు ధర లేక వాళ్లు పడుతున్న ఇబ్బందులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రైతన్నలు పండించిన మిర్చి పంటకు కనీస మద్దతు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక రైతన్నలు రోడ్డున పడి ఆగమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వకుండా రైతన్నల పొట్టగొడుతున్నారని , ఇలా రైతన్నల జీవితాలతో ఆడుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ను తొందరలోనే అదే రైతన్నలు భూ స్థాపితం చేస్తారన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇవ్వడంలో కాని, ఎరువుల సప్లై లో కాని, రైతు బీమాలో కాని రైతన్న ను కేసీఆర్ చూసుకున్నట్లుగా ఏ నాయకుడు చూసుకోలేదని అన్నారు.



అలాంటి నాయకుడు ఈ దేశం లోనే లేడన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలు పడుతున్న ఇబ్బందులను గుమస్తాలు, హమాలీ కార్మికులు పడుతున్న సమస్యలను ఇబ్బందులను వెంటనే పట్టించుకోవాలని అన్నారు. కనీస మద్దతు ధర ఇవ్వకుండా రైతన్నలను నానా గోసలు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చే వరకు రైతన్న పక్షాన కొట్లాడటానికి బి ఆర్ ఎస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని దయాకర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సదానందం, టి రమేష్ బాబు, దిడ్డి కుమారస్వామి, నాగుర్ల వెంకటేశ్వర్లు, వ్యాపారస్తులు, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.


# తొర్రూరులో స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ



**తొర్రూర్, మహా:** నెల్లికుదురు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తొర్రూరు మండలంలోని ఇమేజింగ్ స్కానింగ్, అమ్మ మల్టీస్పెషాలిటీ స్కానింగ్ సెంటర్లను మంగళవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలందరినీ 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు చెకప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్నవారిని గుర్తించి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడేలా చూడాలన్నారు. స్కానింగ్ సెంటర్ తనిఖీలో భాగంగా మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లో ధరల పట్టిక తెలుగులో బోర్డు రాయించాలని, స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ యొక్క వివరాలను ఇంటి పేరుతో రాయాలని, మొదటి కాన్పు, రెండవ కాన్పు, ఆడ, మగ మరియు వయస్సు, ఎఫ్ ఫామ్ లో రాయాలని, ఎఫ్ ఫామ్ లు ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా

## వేములవాడకు ప్రత్యేక బస్సులు



**వేములవాడ, మహా:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ జాతరకి కోరుట్ల డిపో నుండి ప్రత్యేక బస్సులను కోరుట్ల బస్టాండ్ వద్ద డిపో మేనేజర్ మనోహర్ మంగళవారం ప్రారంభించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి రోజు నుండి 27 వరకు మొత్తం 3 రోజులు 62 బస్ సర్వీసులను నడు పబడుచున్నట్లు తెలిపారు. కావున ఇట్టి జాతర ప్రత్యేక బస్సులు వేములవాడ కట్టకింద వరకు అనగా గుడి దగ్గర వరకు వెలనున్నాయన్నారు. కావున ఇట్టి ప్రత్యేక బస్సులను పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఇట్టి ప్రత్యేక బస్సులలో పెద్దలకి రూ,120 లు, పిల్లలకి రూ 70 ల టికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు.

# గంజాయి సేవిస్తూ గంజాయితో పోలీసులకు పట్టుబడ్డ నిందితులు

- అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు..ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎంఏ షుకూర్

**వరంగల్, మహా:** మంగళవారం అందాజ ఉదయం 8:30గంటలకు వరంగల్ కాశిబుగ్గలోని శాంతినగర్ చెరువు కట్టమీద నలుగురు వ్యక్తులు 1. మాలోదియా వెంకటేష్ తండ్రి పేరు రాజగోపాల్, మార్వాడి, వృత్తి వ్యాపారం, నివాసము: బీట్ బజార్, వరంగల్ 2. ఆడెపు హరీష్, తండ్రి పేరు: సతీష్, పద్మశాలి, వృత్తి : కార్ డ్రైవర్ నివాసము రంగశాయ్ పేట, 3. ఇందర్ సింగ్ రాజు పురోహిత్, తండ్రి పేరు సురేష్ కుమార్, రాజు పురోహిత్ బ్రాహ్మిన్, వృత్తి: కూలి, నివాసము పిన్న వారి స్ట్రీట్ వరంగల్, 4. శ్రవణ్ కుమార్ రాజ్ పురోహిత్, తండ్రి పేరు కనకాజి, రాజ్ పురోహిత్ వృత్తి కూలీ నివాసం రామన్నపేట వరంగల్. వివరాల్లోకెళ్తే.. ఇందులో మొదటి వ్యక్తి గంజాయి సేవిస్తూ, అమ్ముతూ ఉండగా మిగతా ముగ్గురు మొదటి వ్యక్తి వద్ద ఒక్కొక్కరు 100 గ్రాముల చొప్పున కొనుక్కొని సేవించడానికి సిద్ధం కాగా ఇంతలో అటువైపుగా పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న ఇంతే జార్గంజ్ పోలీసులు ఈ నలుగురిని గమనించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి ఇద్దరు పంచుల సమక్షంలో 1 కేజీ గంజాయి (25వేల రూపాయల విలువ చేస్తుందని అంతేకాకుండా వారి వద్ద నుండి రెండు బైకులు, 4 మొబైల్ ఫోన్ల తోపాటు 17500/నగదును స్వాధీనం చేసుకొన్న అనంతరం కేసు నమోదు చేసి వారిని జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎంఏ షుకూర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి తీరాలే

## ఆదిలాబాద్ నాయకులతో ఫోన్లో మాట్లాడిన సీతక్క

**మహా, ఆదిలాబాద్:** ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచితీరాలని, మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి సీతక్క అన్నారు. ఈ మేరకు మంగళవారం మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డికి సీతక్క ఫోన్ చేసి నాయకులతో మాట్లాడించారు. ప్రతీ పట్టభద్రుడిని కలిసి ఓటు అడగాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఇది ప్రజాప్రభుత్వమని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికే వేసేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై మంత్రి దిశానిర్దేశం చేశారు.

# ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యసేవలు అందించాలి



## డీఎంహెచ్వో గోపాల్ రావు

**ములుగు, మహా :** ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు సూచించారు. ములుగు మండలం రాయినిగూడెం పీహెచ్సీ పరిధిలోని జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని డీఎంహెచ్వో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ.. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వలన ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం యొక్క సదుపాయాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని తెలిపారు. దాని ద్వారా ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్కు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో సమన్వయంతో పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా అసంక్రమక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్ కుమార్, వైద్యులు శ్రీకాంత్, ప్రసాద్, నాగ అనేశ్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

## గ్రేటర్ వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ



**హనుమకొండ, మహా:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయా దేవాలయాలకు వెళ్లే భక్తులు అలాగే పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాది గా తరలివస్తారు. కాగా ఆలయం దగ్గర పరిసరాలలో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవు. అందుచేత భక్తులు సాధ్యమైనంత త్వరగా ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు రాకపోకలను క్రమబద్దీకరణ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ములుగు X రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే భక్తుల వాహనాలను అలంకార్ జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారు. హన్మకొండ చౌరస్తా నుంచి వచ్చే భక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారు. కావున భక్తులు గమనించి తమ తమ ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ములుగు క్రాస్ రోడ్డు నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వాహనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. మరియు అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయ స్వామి దేవాలయం వరకు ( కాపువాడ వైపు)రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. అంతేకాకుండా నగరంలో ఎక్కడ రిపేరింగ్ వాహనాలను రోడ్ పై మరమ్మత్తులు చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవు. అలాగే బాలంజినేయ దేవాలయం నుంచి కాపువాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు.

# మసాబ్ చెరువులో మట్టి తొలగింపు

- చెరువులు, ఎఫ్టీఎల్ ఏరియాను కబ్జా చేస్తే చర్యలు తప్పవు
- అబ్దుల్లాపూర్మెట్ ఇగిరేషన్ ఏఈ వంశీగౌడ్



**అబ్దుల్లాపూర్మెట్, మహా:** మసాబ్ చెరువు ఎఫ్టీఎల్ ప్రాంతంలో కొంత మంది అక్రమంగా మట్టితో చెరువును పూడ్చివేశారు. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖ సహకారంతో ఆ మట్టిని తొలగించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ ఇరిగేషన్ ఏఈ వంశీగౌడ్ మాట్లాడుతూ... చెరువులను కానీ, ఎఫ్టీఎల్ ఏరియా, బఫర్ జోన్ల అక్రమంగా కబ్జాచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఏఐ ఫీచర్లతో రియల్‌మీ పీ3 ప్రో 5జీ

## సేల్స్ ప్రారంభం

### రూ.2,000 వరకూ డిస్కౌంట్..!



ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్ విక్రయాలు మంగళవారం నుంచి ప్రారంభం అయ్యాయి. గత వారం భారత్ మార్కెట్‌లో రియల్‌మీ పీ 3ఎక్స్ 5జీతోపాటు రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్‌ను రియల్‌మీ ఆవిష్కరించింది. రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్ మూడు ర్యామ్, స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఫోన్ క్వాల్ కామ్ స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్3 ప్రాసెసర్‌పై పని చేస్తుంది. రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్ 1.5కే రిజొల్యూషన్‌తోపాటు అమోలెడ్ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. 50మెగా పిక్సెల్ డ్యుయల్ కెమెరా సెటప్, 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీపై పని చేస్తుందీ ఫోన్. రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 23,999తో ప్రారంభమవుతుంది. 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 12జీబీ ర్యామ్ విత్ 256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. ఈ ఫోన్ గెలాక్సీ పర్పుల్, నెబులా గ్లో, శాటర్న్ బ్రౌన్ రంగుల్లో లభిస్తుంది. రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్ రియల్‌మీ యూఐ 6.0బేస్డ్ ఆండ్రాయిడ్ 15 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 450పీపీఐ పిక్సెల్ డెన్సిటీతోపాటు 6.83అంగుళాల 1.5కే (1,472×2,800 పిక్సెల్స్) క్వాడ్ కర్వ్‌డ్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. రియల్‌మీ పీ3 ప్రో 5జీ ఫోన్ కంపెనీ వెబ్‌సైట్, ఈకామర్స్ జెయింట్ ఫ్లిప్‌కార్ట్ ద్వారా భారత్‌లో విక్రయిస్తోంది. సెలెక్టెడ్ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై రూ.2,000, ఎక్స్చేంజ్ ఆఫర్ కింద రూ.2,000 డిస్కౌంట్ అందిస్తోంది. ఆరు నెలల వరకూ నోకాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా అందుబాటులో ఉంది. రియల్‌మీ పీ3 ప్రో 5జీ (Realme P3 Pro 5G) సోనీ ఐఎంఎక్స్ 896 సెన్సర్‌తోపాటు 50మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా, 2మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. ఈ ఫోన్ డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ కోసం ఐపీ68 + ఐపీ69 రేటింగ్స్ కలిగి ఉంది. ఏఐ బెస్ట్ ఫేస్, ఏఐ ఎరేజ్ 2.0, ఏఐ మోషన్ డెబ్లర్, ఏఐ రీఫ్లెక్సన్ రిమూవర్ వంటి ఏఐ బేస్డ్ ఫీచర్లు ఉన్నాయి.




### స్మార్ట్‌వాచీలకు

## గిరాకీ నై


**న్యూఢిల్లీ :** దేశంలో స్మార్ట్‌వాచీలకు గిరాకీ తగ్గిపోయింది. గత ఏడాది భారత్‌కు వాటి సరఫరా 30 శాతం పడిపోయింది మరి. వినియోగదారులకు సంతృప్తికర అనుభవం లేకపోవడం, కొరవడిన కొత్తదనం తదితర కారణాలే ఇందుకు కారణమని సోమవారం కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ నివేదిక తెలిపింది. ఇది ఫైర్ బోల్ట్, బోట్, నాయిస్ కంపెనీలకు ఎదురుదెబ్బగా పేర్కొన్నది. ఫైర్ బోల్ట్ దిగుమతులు 54 శాతం పడిపోగా, బోట్ 47 శాతం, నాయిస్ 26 శాతం దిగజారాయి. నిరుడు దేశీయ స్మార్ట్‌వాచీ మార్కెట్‌లో నాయిస్ వాటా 27 శాతంగా ఉంటే, ఫైర్ బోల్ట్ 19 శాతం, బోట్ 13 శాతంగానే ఉన్నాయి. 2023లో ఫైర్ బోల్ట్ వాటా 30 శాతంగా, బోట్ వాటా 17 శాతంగా ఉండ టం గమనార్హం. అయితే 2024లో టైటాన్‌కు చెందిన ఫాస్ట్‌ట్రాక్ స్మార్ట్‌వాచీల సరఫరా దేశీయ మార్కెట్‌లో 35 శాతం పెరగడం విశేషం. అలాగే రూ.20 వేలకుపైగా ధర కలిగిన స్మార్ట్‌వాచీలకూ మార్కెట్‌లో డిమాండ్ పెరిగిందని కౌంటర్‌పాయింట్ చెప్పింది.

## ఐటీ సంస్థల ఆదాయం అదుర్స్



ముంబై, ఫిబ్రవరి 24 : దేశీయ ఐటీ సంస్థలు అత్యధిక ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 282.6 బిలియన్ డాలర్లు, వచ్చే ఏడాది 300 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశాలున్నాయని నాస్కాం అంచనావేస్తున్నది. క్రితం ఏడాది వచ్చిన ఆదాయంతో పోలిస్తే 5.1 శాతం వృద్ధిని నమోదు చేసుకోనున్నదని నాస్కాం ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ తెలిపారు. ఐటీ సర్వీసెస్ కంపెనీలు, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు, ఈకామర్స్ కంపెనీలు సంయుక్తంగా ఈ ఏడాది కొత్తగా 1.26లక్షల మందికి ఉపాధి కల్పించాయన్నారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 58 లక్షలకు చేరుకున్నారు. 2024లో అంతర్జాతీయ ఐటీ కంపెనీలు నమోదు చేసుకున్న 4.7 శాతం వృద్ధితో పోలిస్తే దేశీయ ఐటీ సంస్థలు అంతకంటే ఎక్కువ వృద్ధిని నమోదు చేసుకోనున్నట్లు పేర్కొంది. కంపెనీల ఆదాయం 4.3 శాతం ఎగబాకి 137.1 బిలియన్ డాలర్లకు చేరుకోనుండగా, బీపీఎం ఇండస్ట్రీ 4.7 శాతం వృద్ధితో 54.6 బిలియన్ డాలర్లకు, ఇంజినీరింగ్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో 7 శాతం వృద్ధితో 55.6 బిలియన్ డాలర్లకు చేరుకోనున్నది.

## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో బలహీన సంకేతాల మధ్య మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గానే మొదలయ్యాయి. ఆ తర్వాత స్వల్పంగా కోలుకున్నా.. చివరి సెషల్‌లో సూచీలు పడిపోయాయి. సెన్సెక్స్ ఉదయం కిత్రం సెషన్‌తో పోలిస్తే.. 74,440.30 పాయింట్ల వద్ద మొదలైంది. ఇంట్రాడేలో 74,400.37 పాయింట్ల కనిష్ఠానికి పతనమైన సెన్సెక్స్.. గరిష్ఠంగా 74,785.08 పాయింట్లను చేరుకుంది. చివరకు 147.71 పాయింట్ల లాభంతో 74,602.12 వద్ద ముగిసింది. నిఫ్టీ 5.80 పాయింట్లు తగ్గి 22,547.55 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,612 లాభపడ్డాయి. 2,166 షేర్లు పతనం కాగా.. 127 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో ఎంఅండ్ఎం, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, నెస్లే లాభాలను నమోదు చేశాయి. హిందాల్కో, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, హీరో మోటోకార్ప్, ట్రెంట్ షేర్లు నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే, ఐటీ, మెటల్, ఆయిల్, గ్యాస్, ఎనర్జీ, క్యాపిటల్ గూడ్స్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, టెలికాం 0.5 షేర్లు శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 0.5 శాతం పడిపోయాయి. ఇక ఈ నెల 26న (బుధవారం) మహా శివరాత్రి సందర్భంగా స్టాక్ మార్కెట్లు మూసే ఉంటాయి. తిరిగి గురువారం యథావిధిగా కార్యకలాపాలు సాగించనున్నాయి.



# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL



## ఢిల్లీ అసెంబ్లీలో కాగ్ నివేదిక

- **లిక్కర్ పాలసీతో రూ.2వేల కోట్ల లాస్**
- **రసాభసగా ఢిల్లీ అసెంబ్లీ**
- **తెలంగాణ పాలిటిక్స్ లో మళ్ళీ చర్చ**



**హైదరాబాద్, మహా:** లిక్కర్ పాలసీ పై రూపొందించిన కాగ్ నివేదికను ఢిల్లీలో కొత్తగా కొలువుదీరిన బీజేపీ సర్కార్ మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. 202122లో నాటి కేజ్రీవాల్ ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం విధానం ద్వారా ఢిల్లీ ప్రభుత్వానికి రూ. 2000కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేసింది. సభ అనుమతి కోరకుండానే ఎక్సైజ్ రూల్స్ రూపకల్పన చేశారని ఆక్షేపించింది. నిబంధనలు ఉల్లంఘించి కాంట్రాక్టులు ఇచ్చారని, నిపుణుల అభిప్రాయాలు తీసుకోకపోవడం, ఫిర్యాదులు వచ్చినా బిడ్డింగును అనుమతించడం, ఉల్లంఘనలకు జరిమానా వేయకపోవడం, విధానాల రూపకల్పనలో పారదర్శకత పాటించకపోవడం చోటు చేసుకున్నాయని కాగ్ తన దర్యాప్తులో తేల్చింది. కొత్తగా ఏర్పడిన రేఖా గుప్తా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయయగానే లిక్కర్ పాలసీపై కాగ్ నివేదికను అసెంబ్లీ ముందుకు తీసుకురావడం పొలిటికల్ గా చర్చనీయాశం అవుతున్నది. ఢిల్లీ రాజకీయ పరిణామాలు అటు ఇటు తిరిగి తెలంగాణ పాలిటిక్స్ లో మళ్ళీ రాజకీయ రచ్చ రేపే సూచనలు కనబడుతున్నాయి. మరోవైపు కాగ్ నివేదిక నేపథ్యంలో ఢిల్లీఅసెంబ్లీ సమావేశం రసాభాసగా సాగింది.

## గుల్మార్గ్‌లో ఒక్కసారిగా మారిన వాతావరణం..


### ఆహ్లాదం పంచుతున్న మంచు వర్షం



జమ్ముకశ్మీర్ లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం గుల్మార్గ్ లో వాతావరణం మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా మారిపోయింది. మధ్యాహ్నం భానుడి భగభగలతో మెరిసిన ప్రాంతం సాయంత్రానికి చల్లబడింది. ఒక్కసారిగా మంచు వర్షం మొదలై వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చింది. గుల్మార్గ్ పరిసరాలన్ని తెల్లటి మంచు దుప్పటి కప్పుకుని చల్లగా మారాయి. చాలా రోజులుగా డ్రైగా ఉన్న గుల్మార్గ్ వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు. వింటర్ వండర్‌లాండ్‌లా మారిన పరిసరాలు వారికి కనువిందు చేస్తున్నాయి. తాజాగా కురుస్తున్న మంచు వర్షంతో ఆహ్లాదాన్ని పంచుతున్న గుల్మార్గ్ వాతావరణాన్ని కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

## ముగియనున్న మహాకుంభమేళా..

### త్రివేణీ సంగమంలో ఇషా అంబానీ పుణ్యస్నానాలు



రేపటితో మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు సైతం ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్నారు. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లారు. తన భర్త ఆనంద్ పిరమాల్‌తో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్న ఇషా అంబానీ.. అక్కడి నుంచి గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమానికి వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖూ సైతం మహాకుంభమేళాను సందర్శించారు. త్రివేణీ సంగమంలో నదీ స్నానాలు ఆచరించారు.

**రేపే చివరి అమృత్‌స్నానం..**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా చివరి దశకు చేరింది. రేపటితో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. చివరి అమృత్ స్నానం కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది.

**నో వెహికల్ జోన్‌గా ప్రయాగ్‌రాజ్**

రేపు చివరి రోజు కావడంతో భక్తుల రద్దీని కంట్రోల్ చేసేందుకు అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఇవాళ సాయంత్రం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్'గా మారుస్తున్నామని అధికారులు ప్రకటించారు. సాయంత్రం 6 గంటలకు ప్రయాగ్‌రాజ్ మొత్తం ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసులకు చెందిన వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రకటించారు. యాత్రికులంతా ఈ మార్గదర్శకాలను పాటించాలని, అధికారులకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.

## నయవంచన ఎక్కువ కాలం సాగదు..

## పళనిస్వామిపై పన్నీర్ సెల్వం ఫైర్




మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా అన్నాడీఎంకే వరుస ఓటములు చవిచూడటానికి ఆ పార్టీలో కొనసాగుతున్న ఏక నాయకత్వమే కారణమని తమిళనాడు మరో మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం అన్నారు. జయలలిత జయంతి సందర్భంగా మెరీనాబీచ్ కామరాజర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పన్నీర్ సెల్వం నివాళులు అర్పించారు. తన అనుచరులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పన్నీర్ సెల్వం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ జయ పాలన రావాలని కోరుకుంటున్నారని, ఆమె బ్రతికున్నంతకాలం పార్టీని ఉన్నతస్థితికి చేర్చారని అన్నారు. ఆ తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం ఉన్నప్పుడు బలం బాగా పుంజుకుందని చెప్పారు. ఇప్పుడు ఏక నాయకత్వం వచ్చినప్పటి నుంచి పార్టీ ప్రతిష్ట క్రమంగా తగ్గుతూ వస్తోందని అన్నారు. అన్నాడీఎంకే పార్టీలోని సీనియర్ నేతలంతా పార్టీ నాశనమైనా పరవాలేదుగానీ ఏక నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని, ఇది మంచిది కాదని పన్నీర్ సెల్వం చెప్పారు. పార్టీలో నిరంకుశధోరణి పెరుగుతోందని ఆరోపించారు. పార్టీ నుంచి విడిపోయినవారిందరినీ కలుపుకుని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే అన్నాడీఎంకే గెలిచి అధికారంలోకి వస్తుందని అన్నారు. అయితే ఆ దిశగా పార్టీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గర్హనీయమని ఓపీఎస్ వ్యాఖ్యానించారు. ఓపీఎస్ వ్యాఖ్యలను పళనిస్వామి తిప్పికొట్టారు. 'తోడేలు, గొర్రె పిల్ల కలిసి సాగుచేస్తే మంచి పంట దిగుబడి వస్తుందా..? నమ్మకస్తుడు, రాజద్రోహి ఒకేచోట ఉండగలరా..? మీరు చెప్పింది జరగడం అసాధ్యం' అని పన్నీర్ సెల్వం పేరును ప్రస్తావించకుండా పళని స్వామి వ్యాఖ్యానించారు. అందుకు పన్నీర్ సెల్వం కూడా పళనిస్వామి పేరును ప్రస్తావించకుండానే.. జయలలితకు అత్యంత నమ్మకస్తుడిని తానేనని, అసలు అన్నాడీఎంకే తనదే అవుతుందని, నీ నయవంచన ఎక్కువకాలం సాగదని కౌంటర్ ఇచ్చారు.

### ఒకరి తర్వాత ఒకరిని సుత్తితో తలలపై కొట్టి..

## ఐదుగురు కుటుంబసభ్యుల దారుణ హత్య..!



రానురాను మానవసంబంధాలు మంటగలిసిపోతున్నాయి. చిన్నచిన్న విషయాలకే భౌతిక దాడులకు, ఏకంగా హత్యలకు పాల్పడుతున్నారు. సొంత కుటుంబసభ్యులను సైతం అత్యంత కిరాతకంగా హతమారుస్తున్నారు. తాజా కేరళ రాష్ట్రం తిరువనంతపురం జిల్లాలోని వెంజరమూడు ప్రాంతంలో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఓ 23 ఏళ్ల వ్యక్తి సుత్తితో తన కుంటుంబంలోని ఆరుగురి తలలు పగులగొట్టాడు. ఈ ఘటనలో ఐదుగురు మరణించారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. అఫన్ అనే వ్యక్తి వెంజరమూడులో తన తల్లి షెమీ, సోదరుడు అఫ్సాన్ తో కలిసి ఉంటున్నాడు. ఆయన తండ్రి విదేశాల్లో స్పేర్ పార్ట్స్ వ్యాపారం చేస్తున్నాడు. వెంజరమూడుకు 25 కిలోమీటర్ల దూరంలోని పాన్‌గోడ్ గ్రామంలో అఫన్ తన నానమ్మ సల్మా బీవీ ఉంటోంది. పాన్‌గోడ్‌కు నాలుగు కిలోమీటర్ల దూరంలోని కూనన్‌వెంగలో అతడి బాబాయ్ లతీఫ్, పిన్ని షాహిదా ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం అఫన్ పాన్‌గోడ్‌లోని తన నానమ్మ ఇంటికి వెళ్లి ఆమె తలపై సుత్తితో కొట్టి చంపాడు. అక్కడి నుంచి కూనన్‌వెంగలోని తన బాబాయ్ ఇంటికి వెళ్లాడు. అక్కడ బాబాయ్ లతీఫ్‌ను, పిన్ని షాహిదాను సుత్తితో తలుల పగులగొట్టి హత్యలు చేశాడు. బాబాయ్‌ను సోఫాలో కూర్చుని ఉండగా.. పిన్నిని కిచెన్‌లో వంట చేస్తుండగా చంపేశాడు. ఆ తర్వాత మార్గమధ్యలో తన గర్ల్‌ఫ్రెండ్ ఫర్సానా (Farsana) ను, స్కూల్ నుంచి 9వ తరగతి చదువుతున్న తన సోదరుడు అఫ్సాన్‌ను తీసుకుని వెంజరమూడులోని తన ఇంటికి చేరుకున్నాడు. అక్కడ సోఫాలో కూర్చుని ఉన్న ఫర్సానా ముఖంపై సుత్తితో కొట్టిచంపాడు. దాంతో ఆమె ముఖం గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైంది. ఆ తర్వాత తల్లిని, సోదరుడిని కూడా సుత్తితో తలలపై కొట్టాడు. సోదరుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత తను కూడా విషం సేవించాడు. అనంతరం నేరుగా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తాను తన కుటుంబంలోని ఆరుగురిని హత్య చేశానని వారికి తెలిపాడు. దాంతో పోలీసులు హుటాహుటిన మూడు ప్రదేశాల్లోకి వెళ్లారు. అఫన్ నానమ్మ, బాబాయ్, పిన్ని, గర్ల్ ఫ్రెండ్, సోదరుడి మృతదేహాలను గుర్తించి పోస్టుమార్టానికి పంపించారు. తీవ్రంగా గాయపడిన అఫన్ తల్లిని, విషం సేవించిన అఫన్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. కాగా అఫన్ తండ్రి స్పేర్ పార్ట్స్ వ్యాపారంలో నష్టపోయాడని, ఇటీవలే అతడు ఇండియాకు వచ్చి విజిటింగ్ వీసాపై మళ్లీ విదేశాలకు వెళ్లాడని, అప్పుల కారణంగా కుటుంబసభ్యులంతా కలిసి విషం సేవించి చనిపోవాలని నిర్ణయించుకున్నారని, ఈ క్రమంలో అఫన్ ఈ హత్యలకు ఒడిగట్టాడని తమ ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. అందరూ కలిసి విషం తాగితే కొందరు బతికి ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని, అందుకే అందరినీ తానే హత్య చేసి, ఆపై ఆత్మహత్య చేసుకోవాలనుకున్నానని స్పృహ కోల్పోయే సమయంలో అఫన్ చెప్పినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అఫన్ స్పృహలో లేదని, అతడు స్పృహలోకి వచ్చిన తర్వాత హత్యలకు కచ్చితమైన కారణం అదేనా, కాదా అనే విషయం తెలుస్తుందని పోలీసులు చెప్పారు. తండ్రి అప్పులు చేశాడని, తనకు ఏం చేయాలన్నా డబ్బులు లేని పరిస్థితి కల్పించాడని అఫన్ కోపంతో ఉండేవాడని అతని సమీప బంధువు ఒకరు చెప్పారు. అంతేగాక అఫన్ తల్లి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు.



# విడాకులు తీసుకోనున్న నటుడు గోవింద..

## 37 ఏళ్ల బంధానికి బ్రేకప్ !

**న్యూఢిల్లీ:** భాలీవుడ్ నటుడు గోవింద, ఆయన భార్య సునితా అహుజా.. విడిపోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 37 ఏళ్ల వైవాహిక బంధానికి వాళ్లు బ్రేకప్ చెప్పనున్నట్లు తెలుస్తోంది. ఓ టీవీ న్యూస్ రిపోర్టు ప్రకారం ఆ జంట చాన్నాళ్ల నుంచి విడివిడిగాఉంటున్నారు. అయితే డైవర్స్ అంశంపై గోవింద కానీ ఆయన భార్య సునితా కానీ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. గోవింద, సునితా అహుజా లైఫ్ స్టయిల్ భిన్నంగా ఉంటుంది, దీని వల్లే ఆ ఇద్దరి మధ్య మనస్పర్థలు వస్తున్నట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. అయితే ఓ మరాఠీ నటితో గోవింద అఫైర్ పెట్టుకోవడం వల్ల విడాకులు తీసుకోవాల్సి వస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇద్దరం వేర్వేరు ఇండ్లలో ఉంటున్నట్లు సునితా తెలిపారు. పొద్దుపోయిన తర్వాత కూడా గోవింద .. మీటింగ్‌లు పెడుతుంటారని ఆమె చెప్పారు. వచ్చే జన్మలో మాత్రం గోవింద నా భర్తగా రావాలని కోరుకోవడం లేదని సునితా తెలిపారు. హాలీడేస్ టైంలో అతను తనతో రాడు అని, భర్తతో బయటకు వెళ్లి పానీపురి తినాలన్న ఆశ ఉన్నదాన్ని అని, వర్క్ కోసమే అతను ఎక్కువ టైం కేటాయిస్తుంటాడని, ఇద్దరు కలిసి సినిమాకు వెళ్లిన సందర్భమే లేదని ఆమె చెప్పారు. 1987 మార్చిలో గోవింద, సునితా అహుజా పెళ్లి చేసుకున్నారు. 1988లో వారిని కూతురు టీనా జన్మించింది. 1997లో యశ్వర్ధన్ పుట్టాడు.

# ఎవర్నయినా మర్చిపోయుంటే సారీ..

సమంతను శక్తిమంతమైన మహిళగా అభివర్ణిస్తుంటారు చాలామంది. చెదరని చిరునవ్వు, ఆత్మవిశ్వాసం, ముక్కుసూటి తనం ఇవన్నీ ఆమెకు ఆభరణాలు. తెలుగుతెరపై తిరుగులేని స్టార్‌గా వెలిగిన సమంత.. ప్రస్తుతం టాలీవుడ్‌కి దూరంగా ఉంటూవుంది. అయితే.. ఇన్‌స్టాకు మాత్రం దగ్గరగానే ఉంటుంది. దాని ద్వారానే అభిమానులతో ఇంటరాక్ట్ అవుతూ ఉంటుంది. రీసెంట్‌గా అభిమానులతో ఇన్‌స్టా ద్వారా కబుర్లు చెప్పింది సామ్. 'నెగెటివిటీని ఎలా అధిగమిస్తారు?' అని ఓ అభిమాని అడగ్గా.. 'రెగ్యులర్‌గా మెడిటేషన్ చెయ్.. నెగెటివిటీ ఆమడ దూరంలో ఉంటుంది.' అని సమాధానమిచ్చింది సామ్. 'ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం బెస్ట్ హీరోయిన్ ఎవరు?' అని మరో అభిమాని అడగ్గా.. 'పార్వతీ తిరువోతు(ఉల్లోళుక్కు), సాయిపల్లవి(అమరన్), నజ్రియా(సుక్షదర్శిని), అలియాభట్(జిగ్రా), అనన్య పాండే(సీటీఆర్ఎల్), దివ్యప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్), వీరంతా నా రాక్‌స్టార్స్. ఇంకెవర్నయినా మర్చిపోయుంటే సారీ..' అంటూ అందంగా నవ్వేసింది. 'తిరిగి వచ్చేయండి.. మిమ్మల్నెవరూ ఆపలేరు..' అని ఇంకో అభిమాని అనగా, 'తప్పకుండా మళ్లీ తిరిగొస్తున్న బ్రో..' అంటూ తనదైన స్టైల్‌లో పెద్దపెద్దగా నవ్వేసింది సమంత.





# జపాన్‌కి వెళుతున్న దేవర

## ప్రమోషన్స్ షురూ చేసిన ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ (Jr NTR) టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర (Devara). కొరటాల శివ (Siva Koratala) దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే చిత్ర జపాన్‌కి వెళుతుంది. ఎన్టీఆర్ చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమా జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ స్టార్ట్ చేశాడు తారక్. ఇందులో భాగంగానే జపాన్ అభిమానులు, అక్కడి మీడియాతో వర్చువల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. దీనికి సంబంధించిన ఫోటోలను దేవర టీమ్ తన అధికారిక ట్విటర్ ఖాతాలో షేర్ చేసింది. మరోవైపు దేవర ప్రమోషన్స్‌లో భాగంగా మార్చి 22న జపాన్‌కి వెళ్లనున్నాడు ఎన్టీఆర్.

# క్రీడా వార్తలు | SPORTS NEWS



# దక్షిణాఫ్రికా Vs ఆస్ట్రేలియా మ్యాచ్ రద్దు

# రెండుజట్లకు ఒక్కో పాయింట్

చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా రావల్పిండిలో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. ఈ మ్యాచ్‌లో టాస్ సైతం పడలేదు. ఇరుజట్లకు చెరొక పాయింట్ లభించనున్నది. గ్రూప్‌బీలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తొలి రెండుస్థానాల్లో ఉన్నాయి. రెండు జట్లు చెరొక మ్యాచ్‌లో గెలువగా.. ఆయా జట్ల ఖాతాలో చెరో మూడు పాయింట్లు ఉన్నాయి. సౌతాఫ్రికాకు ఇంగ్లాండ్‌తో ఒక మ్యాచ్ మిగిలి ఉండగా.. ఆఫ్ఘనిస్తాన్‌తో ఆస్ట్రేలియాతో తలపడనున్నది. గ్రూప్‌బీలో ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ చెరో మ్యాచ్ ఆడగా.. ఓడిపోయాయి. చాంపియన్స్ ట్రోఫీలోనే ఇంగ్లాండ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో, సౌతాఫ్రికాతో మ్యాచులు మిగిలి ఉన్నాయి. ఆస్ట్రేలియాదక్షిణాఫ్రికా మధ్య జరగాల్సిన మ్యాచ్‌కు పదేపదే వర్షం కురవడంతో రద్దు చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు.. ఆ తర్వాత మధ్యాహ్నం 3.10 గంటలకు పరిశీలించగా.. వర్షం కురుస్తూనే ఉంది. అయితే, కనీసం 20 ఓవర్ల మ్యాచ్ నిర్వహించాలని భావించినా సాధ్యపడలేదు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లపై గెలిస్తే నేరుగా సెమీస్‌కు చేరుకుంటాయి. ఇంగ్లాండ్‌ఆఫ్ఘనిస్తాన్ మధ్య రేపు (ఫిబ్రవరి 26) జరిగే మ్యాచ్ నాకౌట్ మ్యాచ్ ఉండగా.. ఇందులో ఓడిన జట్టు రేసు నుంచి నిష్క్రమిస్తుంది. సెమీస్‌కు చేరాలంటే మాత్రం ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించాల్సిందే. శుక్రవారం ఆస్ట్రేలియాఆఫ్ఘనిస్తాన్ మధ్య, శనివారం దక్షిణాఫ్రికాఇంగ్లాండ్ మధ్య జరిగే మ్యాచులు జరుగనున్నాయి. ఇంగ్లాండ్‌ఆఫ్ఘనిస్తాన్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాలంటే రెండు మ్యాచుల్లోనూ తప్పనిసరిగా గెలవాల్సిందే. దక్షిణాఫ్రికా కీలక బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్ అందుబాటులో లేకపోవడంతో ఆ జట్టుకు ఇబ్బందికరంగా మారింది. మోచేయి గాయం కారణంగా.. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. శనివారం ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు కోలుకోవడానికి ఇంకా మూడు రోజులు సమయం ఉన్నది. 2023 వన్డే ప్రపంచ కప్ సెమీఫైనల్ తర్వాత ఆస్ట్రేలియాదక్షిణాఫ్రికా మధ్య ఇది మొదటి మ్యాచ్ కాగా.. ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా గెలిచింది. ఐసీసీ ఈవెంట్స్‌లో దక్షిణాఫ్రికాపై ఆస్ట్రేలియా ఆధిపత్యం కొనసాగుతున్నది. తొమ్మిది మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా 4, దక్షిణాఫ్రికా మూడు మ్యాచులు గెలిచాయి. 1999 ప్రపంచ కప్‌లో ఒక మ్యాచ్ టై కాగా.. తాజాగా మ్యాచ్ వర్షార్పణమైంది. చాంపియన్స్ ట్రోఫీలోనే రెండు జట్లు మళ్లీ పోటీ పడాలంటే ఫైనల్‌కు చేరుకోవాల్సిందే.




# వన్డేల్లో విరాట్ కంటే బెటర్ ప్లేయర్‌ని చూడలేదు

## కోహ్లీపై ఆసిస్ మాజీ కెప్టెన్ పాంటింగ్ ప్రశంసల జల్లు..!

భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. వన్డేల్లో విరాట్ కంటే బెటర్ ప్లేయర్‌ను చూడలేదని పేర్కొన్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ టెండూల్కర్ రికార్డును విరాట్ అధిగమిస్తాడని పాంటింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇటీవల ఫామ్ లేమితో ఇబ్బందులుపడుతున్న విరాట్.. చాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్‌పై అజేయ సెంచరీ చేశాడు. ఇది వన్డేల్లో విరాట్‌కు 51వ సెంచరీ కావడం విశేషం. ప్రస్తుతం వన్డేల్లో సచిన్ రికార్డును అధిగమించేందుకు కేవలం 4వేల పరుగులు దూరంలో ఉన్నాడు. పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో 14వేలు మైలురాయిని అందుకున్న మూడో ప్లేయర్ విరాట్ కాగా.. వన్డేల్లో అత్యంత వేగంగా పరుగులు చేసిన ప్లేయర్‌గా రికార్డును నెలకొల్పాడు.

ఇంతకు ముందు టీమిండియా, శ్రీలంక దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర మాత్రమే ఈ ఘనతను సాధించారు. కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో 14,085 పరుగులు చేయగా.. సచిన్ కంటే 4,341 పరుగులు వెనుకంజలో ఉన్నాడు. వన్డేల్లో 18,426 పరుగులు చేసిన ప్లేయర్‌గా రికార్డు సచిన్ పేరిట ఉన్నది. ఈ ఓ కార్యక్రమంలో రికీ పాంటింగ్ మాట్లాడుతూ వన్డేల్లో విరాట్ కంటే మంచి ఆటగాడిని తాను చూడలేదని చెప్పాడు. ఇంకా పరుగులు చేయాలనే తపన కోహ్లీకి ఉందని.. అదేం అసాధ్యమైన పని కాదని చెప్పాడు. శారీరకంగా ఇంకా ఫిట్‌గా ఉన్నాడని.. ఆట కోసం కష్టపడుతున్నాడని తెలిపాడు. చాలాకాలంగా బాగానే రాణిస్తున్నాడని.. సచిన్ రికార్డును అధిగమించేందుకు ఇంకా 4వేల పరుగులు మాత్రమే చేయాలన్నాడు.

సచిన్ గొప్ప బ్యాట్స్‌మెన్ అని.. అతను సుదీర్ఘం కాలం క్రికెట్ ఆడడం వల్లే అన్ని పరుగులు చేయగలిగాడని పేర్కొన్నాడు. కోహ్లీలాంటి ఆటగాడిని విస్మరించలేరని.. అతనిలో ఇంకా పరుగులు చేయాలన్న తపన ఉందన్నాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో బెస్ట్ ఇస్తాడని.. అతనో మ్యాచ్ విన్నింగ్ ప్లేయర్‌గా అభివర్ణించాడు. 2022 టీ20 ప్రపంచ కప్, తాజాగా పాక్‌పై రాణించాడని గుర్తు చేశాడు. పాక్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో.. టాప్ ఆర్డర్‌లో విరాట్‌లాంటి మ్యాచ్ విన్నింగ్ ప్లేయర్ అవసరమని చెప్పాడు. దుబాయి పిచ్‌పై విరాట్ సెంచరీ చేశాడని.. పాక్‌కు చెందిన స్టార్ ప్లేయర్స్ ఎవరూ భారీ స్కోర్ చేయకుండానే పెవిలియన్‌కు చేరారని గుర్తు చేశాడు. అయితే, ఏ ఫార్మాట్‌లోనైనా హాఫ్ సెంచరీ మిమ్మల్ని.. జట్టును గెలిపించదని తాను ఎప్పుడూ చెబుతూనే ఉంటానని.. తప్పనిసరిగా భారీ స్కోర్ చేయాలని చెప్పాడు.

# కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ బాధ్యతలు స్వీకరించేందుకు రెడీగా ఉన్నా

## వెంకటేశ్ అయ్యర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL)లో రాబోయే సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును కెప్టెన్‌గా నడిపించాలని ఉందని ఆ జట్టు ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ కోరికను వ్యక్తం చేశాడు. తనకు కెప్టెన్‌గా అనుభవం లేదని.. అయినా జట్టును నడిపించే అవకాశం వస్తే అందుకు సిద్ధంగా ఉంటానని తెలిపాడు. ఐపీఎల్ ఈ ఏడాది మార్చిలో ప్రారంభం కానున్నది. తొలి మ్యాచ్‌లో డిపెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, బెంగళూరు జట్టును ఢీకొట్టనున్నది. అయితే, కేకేఆర్ జట్టుకు కెప్టెన్ లేదు. ఇప్పటి వరకు ఎవరికి జట్టు పగ్గాలు అప్పగిస్తుందనే విషయాన్ని వెల్లడించలేదు. శ్రేయాస్ అయ్యర్ గత సీజన్‌లో కేకేఆర్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. జెడ్డా వేదికగా జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ జట్టు అయ్యర్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కెప్టెన్సీపై వెంకటేశ్ అయ్యర్ మాట్లాడుతూ.. జట్టు పగ్గాలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించాడు. తాను ఎప్పుడూ ఇదే చెబుతున్నానని.. కెప్టెన్సీ అనేది ఒక ట్యాగ్ మాత్రమేనన్నారు. నాయకత్వంపై నమ్మకం ఉంచుతానని.. కెప్టెన్సీ అనేది పెద్ద రోల్ అని పేర్కొన్నారు. దానిపై ఎలాంటి అస్పష్టత లేదనని చెప్పాడు. తనకు అవకాశం వస్తే.. ఖచ్చితంగా చేస్తానని.. చేయకపోవడానికి ఎలాంటి కారణం లేదని తెలిపాడు. ఇంకా మాట్లాడుతూ కెప్టెన్ మంచి రోల్ మోడల్‌గా నిలువాలని వెంకటేశ్ పేర్కొన్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో నాయకుడిగా ఉండేందుకు కెప్టెన్ అనే ట్యాగ్ అవసరం లేదని.. ఒక ఉదాహరణగా ఉండాలని చెప్పాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com